

'నా భూమిని ఇప్పించాలి'

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఫోర్జరీ సంతకాలతో ఆక్రమించుకున్న నా భూమిని నాకు ఇప్పించాలని ఎండపల్లి గ్రామానికి చెందిన దాడి శ్రీనివాస్ కోరారు. సోమవారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాసం వద్ద ఏర్పాటుచేసిన జనవాణి కార్యక్రమంలో ఎండపల్లి గ్రామానికి చెందిన బాధితుడు దాడి శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాధితుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండపల్లి గ్రామానికి చెందిన కొంతమంది జనసేన నాయకులు తనకున్న మూడున్నర ఎకరాల పొలాన్ని కొంతమంది వ్యక్తులు ఫోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్ చేయించి ఎండపల్లిలో ఉన్న తన భూమిని ఆక్రమించుకున్నారని అన్నారు. నియోజకవర్గ ఎంఎల్ఎ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని తన భూమిని తనకు ఇప్పించి ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.

భారంగా పాఠశాలల నిర్వహణ

- రెండేళ్లుగా విడుదల కాని కాంపోజిట్ గ్రాంటు
- పట్టించుకోని ప్రభుత్వం
- ఆర్థిక అవస్థల్లో ప్రధానోపాధ్యాయులు



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పాఠశాల విద్యపై గత ప్రభుత్వంతోపాటు కూటమి ప్రభుత్వం సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. సర్కారు బడుల్లో సమూల మార్పులు పేరుతో నాడు నేడులో భాగంగా పలు పాఠశాలలను గత వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేసినప్పటికీ విలీనం పేరుతో పాఠశాల విద్యను అస్తవ్యస్తం చేసింది. దీనికి తోడు స్కూల్ కాంపోజిట్ గ్రాంటు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలయింది. అలాగే పాఠశాలలు తెరిచి కూడా ఇంచుమించు అదే సమయం కావస్తోంది. దీంతో కూటమి సర్కారు కూడా అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి.

ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలు ప్రారంభమై సుమారు 4 నెలలు గడుస్తున్నా స్కూల్ కాంపోజిట్ గ్రాంటు నేటికీ విడుదల చేయలేదు. గత రెండేళ్లుగా పెండింగులో ఉన్నాయి. దీంతో నిర్వహణ కష్టంగా మారిందని హెచ్ఎంలు గగ్గోలు పెడుతున్నారు. విద్యుత్తు బిల్లులు, సుద్ద ముక్కలు, స్టేషనరీ బిల్లులు, రవాణా ఛార్జీలు నెలనెలా ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయని, నెలకు రూ.5 వేలు పైనే నిర్వహణ ఖర్చులను భరించాల్సి వస్తుందని పలువురు హెచ్ఎంలు చెబుతున్నారు. దీనికి తమ సొంత డబ్బులు వెచ్చించాల్సి వస్తుందని వాపోతున్నారు. నిర్వహణ గ్రాంటు ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది. కాకినాడ జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 927, ప్రాథమికోన్నత పాఠశాలలు 102, హై స్కూలు ప్లస్ 21, హైస్కూల్స్ 236 ఉండగా 1,63,203 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ ఏడాది జూన్ 12 న పాఠశాలలు పున: ప్రారంభమయ్యాయి.

నిధులు విడుదల ఇలా..

పాఠశాలలకు ప్రభుత్వం ఏటా ప్రారంభంలోనే సర్వశిక్షాభియాన్(ఎస్ఎస్ఎ) ద్వారా స్కూల్, మేనేజ్మెంట్, టీచర్స్ గ్రాంట్లు, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్(ఆర్ఎంఎస్ఎ) కింద ఇతరత్రా నిధులు విడుదల చేస్తారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు 1 నుంచి 15 లోపు ఉన్న స్కూళ్లకు రూ.12,500, అలాగే 15 నుంచి 100 లోపు పిల్లలున్న వాటికి రూ.25 వేలు, 100 నుంచి 250 లోపు రూ.50 వేలు, 250 నుంచి వెయ్యి మంది విద్యార్థులున్న స్కూళ్లకు రూ.75 వేలు, వెయ్యి మందిపైన ఉంటే రూ.1లక్ష నిధులను విడుదల చేస్తారు. ఈ నిధులతో సుద్దముక్కలు, బ్లాక్ బోర్డులు, డస్టర్లు వంటివి కొనుగోలు చేయడంతో పాటు తలుపులు, కిటికీల మరమ్మతులు, స్వాతంత్య్ర, గణతంత్ర వేడుకలు, ఐడికాలు, ఇతరత్రా విద్యా కార్యక్రమాల నిర్వహణ, విద్యుత్ బిల్లుల చెల్లింపు వంటివి చేయాల్సి ఉంటుంది.

రెండేళ్లుగా పెండింగ్

పలువురు ప్రధానోపాధ్యాయులు సొంత నిధులతో విద్యుత్ బిల్లులు చెల్లించడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. నిధుల్లేక పాఠశాలల్లో చిన్న చిన్న మరమ్మతులు కూడా చేపట్టలేని దుస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. వివిధ పాఠ్యాంశాల బోధనకు డయాగ్రామ్ లు, చార్టులు అవసరం కావడంతో పాఠశాలల్లో వీటి కొరత వేధిస్తోంది. 1 నుంచి 30 మంది పిల్లలున్న 491 పాఠశాలలకు రూ.49.10 లక్షలు, 31 నుంచి 100 మంది పిల్లలు ఉన్న 390 పాఠశాలలకు రూ.97.50 లక్షలు, 101 నుంచి 250 మంది పిల్లలు ఉన్న 166 పాఠశాలలకు రూ.83లక్షలు, 251 నుంచి 1000 మంది పిల్లలు ఉన్న 163 పాఠశాలలకు రూ.1.22 కోట్లు, 1000 మంది పైనే ఉన్న 8 పాఠశాలలకు రూ.8 లక్షలు మొత్తంగా రూ.3 కోట్ల 59 లక్షల 85 వేలు విడుదల కావాల్సి ఉంది. అయితే ప్రభుత్వ కొత్త విధానంలో బిల్లులను విడుదల చేస్తున్న మూలంగా వస్తున్న సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

కష్టంగా నిర్వహణ

నిధుల లేమితో ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ కష్టంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు రెండేళ్లుగా పైసా కూడా విడుదల చేయకపోవడంతో కనీసం సుద్ద ముక్కలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితి నెలకొందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో జేబు నుంచి ఖర్చు పెట్టుకుని నెట్టుకొస్తున్నామని పలువురు ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు.

త్వరలోనే విడుదల అయ్యే అవకాశం

స్కూల్ కాంపోజిట్ గ్రాంటుకి సంబంధించి బిల్లులు త్వరలోనే విడుదల అయ్యే అవకాశం ఉంది. ప్రతి ప్రధానోపాధ్యాయుడు ఖర్చు చేసిన సొమ్ముకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదు.

రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి.



పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్న కలెక్టర్

అమరుల త్యాగాలు మరువలేనివి

ప్రజాశక్తి - కాకినాడ

దేశ రక్షణ, సమాజ భద్రత కోసం సాయుధ దళాలు, పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కలెక్టర్ షాన్ మోహన్ అన్నారు. సోమవారం పాత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్‌తోపాటు, ఎస్పి విక్రాంత్‌పాటిల్, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, ఎంఎల్ఎలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, అడిషనల్ ఎస్పి ఎంజెవి.భాస్కరరావు, ఎఆర్ అదనపు ఎస్పి ఎస్.శ్రీనివాసరావు, పుష్పగుచ్ఛాలు ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1959, అక్టోబరు 21న ఇండో-టిబెటన్ సరిహద్దులో దేశ రక్షణ విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిని వీరోచితంగా ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన సిఆర్‌పిఎఫ్ పోలీస్ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంలో ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నిత్యం ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం అందరి బాధ్యత అన్నారు. ఎస్పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పట్టుదల, ఓర్పు, సహనం, సాహసం, త్యాగాలకు మారుపేరుగా పోలీస్ దళాలు నిలుస్తున్నాయన్నారు. అసాంఘిక శక్తులను అరికట్టేందుకు పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారన్నారు. 2023, సెప్టెంబర్ 1 నుంచి 2024, ఆగస్టు 31 వరకు దేశంలో 216 మంది, రాష్ట్రంలో ఇద్దరు విధి నిర్వహణలో అశువులు బాసారని, వారి త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం డిఎస్‌పిలు రఘువీర్ విష్ణు, కె.శ్రీహరిరాజు, అధికారులు పాల్గొన్నారు.

108 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

108 ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.నరసింహారావు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్, డిఎంహెచ్ఒ, డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్‌లకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన వేతనాలు వెంటనే చెల్లించాలని, వార్షిక ఇంక్రిమెంట్‌ను వేయాలని, 108 ఉద్యోగులను ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలోని డిఎంఇ విభాగంలో మెడికల్ కాలేజీలలో చేపడుతున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పోస్టులలో 108 సర్వీస్‌లో పనిచేస్తున్న ఇఎంటిలకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జయరాం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, జిల్లా ట్రెజరర్ వరప్రసాద్ పాల్గొన్నారు.



పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం ఇస్తున్న 108 ఉద్యోగులు

అమరవీరులకు సిపిఎం ఘన నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు తోరాటి లక్ష్మణమూర్తి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తొలితరం మహిళా ఉద్యమనేత ఇనుగంటి రామతులసమ్మలకు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. సోమవారం సుందరయ్య భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణమూర్తి, రామతులసమ్మ చిత్రపటాలకు సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబ్జీ, కెఎస్.శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొనాలని ఆనాడు పార్టీ ఇచ్చిన పిలుపును అందుకుని కపిలేశ్వరపురం అంగర గ్రామం నుంచి తోరాటి లక్ష్మణమూర్తి వెళ్ళారని తెలిపారు. 1951 అక్టోబర్ 21వ తేదీన వికారాబాద్ ప్రాంతంలో యూనియన్ సైన్యాలు తోరాటి లక్ష్మణమూర్తిని కాల్చివేసాయని గుర్తు చేశారు. ఇనుగంటి రామతులసమ్మ పాయకరావుపేట పంచాయతీలో 20 సంవత్సరాల పాటు వార్డు మెంబర్ సేవలు అందించారన్నారు. ఇనుగంటి నారాయణరావును ఆ రోజుల్లో కులాంతర వివాహం చేసుకున్నారని తెలిపారు. మహిళా ఉద్యమ నిర్మాణంలో మంచి కృషి చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మలక వెంకటరమణ, కె.సింహాచలం, సిహెచ్. రమణి, చంద్రమళ్ళ పద్మ, ఎస్‌కె.పద్మ, రాణి, ఎవి.కృష్ణాజీ, టి.రాజా, జె.శ్రీనివాస్, పి.రామకృష్ణ, నక్కిళ్ళ శ్రీనివాస్, సిహెచ్. రాజ్‌కుమార్, జి.భూలక్ష్మి, సిహెచ్.అజయ్‌కుమార్, యు.సత్యనారాయణ పాల్గొన్నారు.



అమరవీరులకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అనుమతులు లేకుండా విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం



ఎస్ఐ మౌనిక

మండల పరిధిలో అనుమతులు లేకుండా దీపావళి బాణాసంచాను విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ మౌనిక హెచ్చరించారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మండలంలో అనుమతి లేని బాణాసంచా విక్రయాలు చేయరాదని, నిబంధలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా బాణాసంచా నిల్వ చేసినా, తయారుచేసినా చర్యలు తప్పవన్నారు. బాణాసంచా తయారు చేసేవారు, మందు గుండు సామగ్రి విక్రయాలు జరిపేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. నివాస గృహాల మధ్య, రద్దీ ప్రాంతాల్లో మందు గుండు సామగ్రి దుకాణాలు ఏర్పాటు చేయరాదన్నారు.

డిసిసిబిని ముట్టడించిన ఉద్యోగులు

ప్రజాశక్తి - కాకినాడ

డిసిసిబి సిఇఒ ఇచ్చిన సర్క్యులర్‌ను వ్యతిరేకిస్తూ సహకార రంగ ఉద్యోగులు డిసిసిబిని సోమవారం ముట్టడించారు. సిఐటియు ఆధ్వర్యంలో ఎపి స్టేట్ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య అధ్యక్షతన జరిగిన ఈ ముట్టడి కార్యక్రమంలో సిఇఒ ఇచ్చిన సిర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, 2019లో సహకార సంఘాల ఉద్యోగులతో చేసుకున్న వేతన ఒప్పందం మేరకు విడుదల అయిన జిఒ 36ను అమలు చేయాలని ఉద్యోగులు నినదించారు. దీంతో సిఇఒ ఆర్‌వి.నరసింహారావు ఉద్యోగులు చేపట్టిన ముట్టడి కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. డిస్ట్రిక్ట్ లెవిల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిటీ కన్వీనర్‌గా కమిటీ నిర్ణయాన్ని అమలు చేశానని, ఉద్యోగుల వినతిపత్రాన్ని కమిటీ సమావేశంలో పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆనంతరం నాగమల్లితోట సెంటర్లో ఉద్యోగులు మానవహారం నిర్వహించారు. తక్షణమే ఉద్యోగుల జీవితాలను రోడ్డున పడేసేలా తీసుకొచ్చిన సిర్క్యులర్‌ను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ మాట్లాడుతూ 2019లో సహకార సంఘాల తీర్మానంతో, నియమ నిబంధనలు అనుసరించి రూ.10 కోట్ల టర్నోవర్ కి ఆరుగురు ఉద్యోగులు ఉండాలన్న నిబంధన మేరకే 400 మంది ఉద్యోగుల నియామకాలు జరిగాయని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సహకార సంఘాల టోటల్ టర్నోవర్ రూ.250 కోట్లకు ఉండాల్సిన 1500 మంది ఉద్యోగుల స్థానంలో కేవలం 1200 మంది మాత్రమే పని చేస్తున్నారని, ఇలాంటి పరిస్థితులలో 400 మంది ఉద్యోగులను తొలగిస్తూ ఇచ్చిన సర్క్యులర్ వల్ల సహకార వ్యవస్థ నిర్వీర్యం అవుతుందన్నారు. దీనివల్ల రైతుల రుణాలపై ప్రభావం పడి వ్యవసాయం కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం రైతాంగానికి, ఉద్యోగులకు వ్యతిరేకంగా ఇచ్చిన సర్క్యులర్ ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. అవసరమైతే నిరవధిక సమ్మెకు వెళతామని, అంతవరకూ రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కెవి.సత్యనారాయణ, కోనసీమ జిల్లా అధ్యక్షులు వై.రామచంద్రరావు, కాకినాడ జిల్లా కార్యదర్శి జి.సుధాకర్ వర్మ , కోశాధికారి జి.అప్పలరాజు, కోనసీమ జిల్లా కోశాధికారి బి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



ముట్టడి కార్యక్రమంలో నినాదాలుచేస్తున్న ఉద్యోగులు



ఎంఎల్‌సి లక్ష్మణరావు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న సూర్యనారాయణ

'అఖిల్' డైరెక్టర్‌కు కలాం పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక అఖిల్ కాలేజీ డైరెక్టర్ ఆంధ్ర సూర్యనారాయణకు ఎపిజె అబ్దుల్ కలాం జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. సదరన్ ప్రయివేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గుంటూరులోని ఆంధ్ర క్రిస్టియన్ కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌సి కె.లక్ష్మణరావు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించినందుకు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నందుకు ఈ అవార్డు లభించినట్లు పురస్కార గ్రహీత సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా అఖిల్ కాలేజ్ లెక్చరర్స్ ఎజివిఎస్.ప్రసాద్, ఎస్.శ్రీనివాస్, సిహెచ్.కృపానందం, ఎం.సూర్యమోహన్, గోవిందరావు, శ్రీరామ్‌పటాన్, సాయిభార్గవి, చలపతి ఆయను సత్కరించి అభినందనలు తెలిపారు

ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు డిఎస్‌సి శిక్షణ

ప్రజాశక్తి -కాకినాడ

జిల్లాలో ప్రతిభావంతులైన పేద ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత డిఎస్‌సి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జి.శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెసిడెన్షియల్ ప్రాతిపదికన శిక్షణ ఇవ్వనునట్లు, టెట్ ఉత్తీర్ణులై ఉంటే వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహించి ఆ టెస్టులో 85 శాతం, టెట్ నందు పొందిన మార్కుల్లో 15 శాతం వెయిటేజీనీ ఇచ్చి, వార్షిక ఆదాయం రూ.2.50 లక్షల లోపు ఉన్న వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. స్థానిక సచివాలయంలో 6 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక ఉంటుందన్నారు. ఆసక్తి గల ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు jnanabhumi.ap.gov.in వెబ్ సైట్ నందు ఈనెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోచింగ్ ఎంపిక కోసం ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్టు నవంబర్ 3వ తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు.కోచింగ్ ఇచ్చుటకు సమ్మతించు విద్యా సంస్థలు తమ సంస్థను ఎంపానెల్‌మెంట్ కొరకు నమోదు చేసుకొనుటకు చివరి తేదీ ఈనెల 25 వరకు పొడిగించడం జరిగిందన్నారు. కావున సదరు కోచింగ్ ఇచ్చు విద్యా సంస్థలు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు.

నేడు 'విద్యారంగం - సవాళ్లు' అనే అంశంపై సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు కచేరిపేట యుటిఎఫ్ హోంలో 'విద్యారంగం - సవాళ్ళు' అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్‌విఎన్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్.గోవిందరాజులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో మాజీ ఎంఎల్‌సి, జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక నాయకులు విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్య వక్తగా ప్రసంగిస్తారని, సదస్సుకి అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

సోలార్ విద్యుత్‌పై అవగాహన అవసరం


ప్రజాశక్తి - కాజులూరు

సోలార్ విద్యుత్ పై ప్రజలకు అవగాహన అవసరమని, అందుకు అధికారులంతా దృష్టి సారించాలని ఎంపిడిఒ జె.రాంబాబు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ సోలార్ విద్యుత్తుకు ప్రభుత్వపరంగా ఒక కిలో వాట్‌కు రూ.30 వేల చొప్పున, రెండు కిలో వాట్లకు రూ.60 వేలు, మూడు కిలో వాట్‌లకు రూ.78 వేల వరకూ రాయితీ వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రజలకుఅ అవగాహన కల్పించి రిజిస్టర్ చేయించాలన్నారు. తహశీల్దార్ శివకుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో డంపింగ్ యార్డ్‌లకు స్థలం పరిశీలించాలని కోరారు. గ్రామాల్లో రీ సర్వేపై గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఈ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ రాంబాబు

కార్టూ'నిజం'



పల్లె పండుగలో కొనసాగుతున్న శంకుస్థాపనలు

జిల్లాలోని పలు కేంద్రాల్లో సోమవారం పల్లె పండుగ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని సిసి రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

జగ్గంపేట స్థానిక సచివాలయం 1, 2, 3 పరిధిలో రూ.3,28,50,000 నిధులతోనూ, సీతానగరం, గొల్లలగుంట గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలకు ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రహదారులు నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పీడీ అడపా వెంకటలక్ష్మి, ఐసిడిఎస్ సిడిపిఒ పూర్ణిమ, తహశీల్దార్ జివిఆర్.రమేష్, ఎంపిడిఒ ఎవిఎస్ ఎస్.చంద్రశేఖర్, ఎంపిపి అత్తులూరి నాగబాబు, జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్, టిడిపి నాయకులు అప్పలరాజు, భద్రం, కొత్త కొండబాబు పాల్గొన్నారు **పెద్దాపురం** మండల పరిధిలోని రాయభూపాలపట్నం, జె.తిమ్మాపురం గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణాలకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీలలిత, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ తుమ్మల పద్మజ, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ, మొయిళ్ళ కృష్ణమూర్తి, సింగన అరవిందకుమార్, రేలంగి వెంకట్రావు, తుమ్మల నాని, సల్మాన్ రాజ్, ఇఒపిఆర్‌డి రమణ, ఉపాధి హామీ పథకం పీడీ అడపా వెంకటలక్ష్మి, ఎపిడి భానుప్రకాష్, ఎపిఒ ప్రభాకర్‌రావు, జెఇ సతీష్, ఎఇ జగదీష్ పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలోని మాధవపట్నం గ్రామంలో రూ.70 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు, డ్రెయినేజీలకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ, ఎంపిడిఒ కె.హిమమహేశ్వరీ, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, నాయకులు వెంకటేష్ బాబు, నాని, ప్రసాద్, పిల్లి శ్రీను, తుమ్మల లోవరాజు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు. **కరప** మండలంలోని వాకడ, సిరిపురం, ఒడ్డుపాలెం, జి.భావరం, పెద్ద కొత్తూరు, యండమూరు గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలకు టిడిపి రూరల్ నియోజకవర్గ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకటప్రభాకర్, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెంకే శ్రీనివాసాబాబా, నున్న గణేష్‌నాయుడు, సురేంద్ర, మణికంఠ పాల్గొన్నారు.



సామర్లకోటలో పల్లె పండుగలో ఎంఎల్ఎ చినరాజప్ప



జగ్గంపేటలో శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

నేడు ఎంఎల్‌సి ఎన్నికలపై కూటమి పార్టీల సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కార్యాచరణపై ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక పాకీల వారి వీధిలోని కొప్పుల వెలమ కళ్యాణ మండపంలో కూటమి పార్టీల కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు కూటమి నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, కూటమి నాయకులు విత్తనాల వెంకటరమణ పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గ, మండల, పట్టణ, గ్రామ కమిటీల సభ్యులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

శంఖవరం ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి - శంఖవరం

శంఖవరం మండల ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికయ్యింది. సోమవారం మండలంలోని జి.కొత్తపల్లి గ్రామ శివారు నల్లకొండమ్మ తల్లి ఆలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి జర్నలిస్టు ఈగల రవి అధ్యక్షత వహించారు. జర్నలిస్టు బోట్ల లోవరాజు ఎన్నికలను పర్యవేక్షించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా కేలింగి హరినాథ్, కార్యదర్శిగా శివగణేష్, ఉపాధ్యక్షులుగా యండమూరి వెంకట్రావు, బత్తిన తాతాజీ, సహాయ కార్యదర్శిగా రేలంగి దొరబాబు, డి.సూర్య, కోశాధికారిగా గోర్ల నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడుగా జక్కల నాగు సత్యనారాయణ, కమిటీ సలహాదారుడుగా బోట్ల లోవరాజు, ఇతరులను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.



ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం రైల్వే స్టేషన్లోని ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారంలో గుర్తు తెలియని వ్యక్తి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతదేహాన్ని తుని ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుని వివరాలు తెలిస్తే తుని రైల్వే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

దాడిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఉపాధి కోసం మురుగు కాలవ పక్కన ప్రభుత్వ భూమిలో బడ్డీ కొట్టు పెట్టుకుంటే, గ్రామానికి చెందిన కొంతమంది ఆ బడ్డీని తొలగించడమే కాక అడ్డుకున్నందుకు తన పైన, తన మనవడిపైనా దాడి చేసి గాయపరిచారని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని సోమిదేవర పాలేనికి చెందిన వస్త్రాల సుబ్రమణ్యం బడ్డీ ఏర్పాటు చేసుకోగా సోమవారం గ్రామానికి చెందిన కొంతమంది తాను ఏర్పాటు చేసిన బడ్డీని తాడు కట్టి ట్రాక్టర్‌తో ఊరు బయటకు లాగేశారని, అడ్డుకునే ప్రయత్నం చేసినందుకు తన పైన మనవడు అతికల గణేష్‌పైన దాడి గాయపరిచారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సారా విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలం లోని రాజవరం గ్రామ శివారు నాటు సారాను స్వాధీనం చేసుకుని గ్రామానికి చెందిన కోట రామకృష్ణను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. కొత్తపేట కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

పశు మాంసం స్వాధీనం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

గోవులను వధించి పశు మాంసాన్ని తరలిస్తున్న ఆటోను ఆదివారం గొల్లప్రోలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల పరిశీలిస్తే... కొంతమంది వ్యక్తులు ఆటోలో పశు మాంసాన్ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు నిఘా పెట్టిన పోలీసులు మండల పరిధి కొత్త వజ్రకూటం గ్రామ సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఆటో పై దాడి చేశారు. వాహనాన్ని తనిఖీ చేయగా 2 వందల కేజీలకు పైగా పశు మాంసం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆటోను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గో మాంసాన్ని రవాణా చేస్తున్న చెందుర్తి గ్రామానికి చెందిన కట్టమూరు ప్రసన్నకుమార్ (జగన్), దొండపాటి అప్పారావు, కాకాడ ఉదయ్ కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకష్ణ తెలిపారు. ఆటోలో ఉన్న మాంసాన్ని ధ్వంసం చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. గడచిన కొంతకాలంగా పిఠాపురం పట్టణానికి చెందిన డాన్ ఆధ్వర్యంలో చందుర్తి పరిసర ప్రాంతాల్లో గోవధ జోరుగా సాగుతున్నట్లు తెలుస్తోంది.

కొనసాగుతున్న ట్రాఫిక్ వెతలు

-సాంకేతిక లోపంతో నిలిచిపోయిన బస్సు
-పంట పొలాల్లోకి జారిన ప్రయివేట్ బస్సు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట - కాకినాడ రోడ్డులో ట్రాఫిక్ వెతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఏదో ఒక సమస్యతో ప్రతినిత్యం వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. గంటల తరబడి వాహనాలు ముందుకెళ్ళలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మండలంలోని వికె.రాయపురం సమీపంలో ప్రయివేట్ పాఠశాలకు చెందిన బస్సు సాంకేతిక లోపంతో రోడ్డుపై నిలిచిపోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీంతో సామర్లకోట, కాకినాడ రహదారుల్లో కిలోమీటర్లు చొప్పున వాహనాలు నిలిచిపోయాయి.

పంట కాలువలో జారిన ప్రయివేట్ బస్సు

హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్ బస్సు కాకినాడ రోడ్డులోని ట్రాఫిక్ లో చిక్కుకుంది. దీంతో బస్సును పై ఓవర్ బ్రిడ్జి మీదుగా కాకినాడ వెళ్లేందుకు డ్రైవర్ దానిని వెనుకకు మళ్లించే ప్రయత్నంలో బస్సు అదుపుతప్పి పంట కాలువలోకి జారి పోయింది. దీంతో కాకినాడ రోడ్డులో ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువైంది. అయితే ఆ బస్సులో పదిమంది ప్రయాణీకులు ఉన్నట్టు డ్రైవర్ చెప్పగా ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. కాగా ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను చక్కదిద్దారు. అయితే ప్రయాణీకులు, వాహనదారులు మాత్రం గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకుని ఇబ్బంది పడ్డారు.


పంట కాలువలోకి జారిన ప్రయివేట్ ట్రావెల్ బస్సు


కాకినాడ రోడ్డులో నిలిచిపోయిన వాహనాలు


వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులు

గొల్లప్రోలులో కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

గొల్లప్రోలు ఆర్‌సిఎం చర్చి ఆవరణలో సెయింట్ విన్సెంట్ డిపాల్ సొసైటీ ఆధ్వర్యంలో పిఠాపురం క్రిస్టియన్ మెడికల్ సెంటర్ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో షుగరు, బీపీ, కళ్ళు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. 40 మంది రోగులకు కళ్ళు ఆపరేషన్ అవసరమని గుర్తించామని, వీరికి క్రిస్టియన్ మెడికల్ ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహిస్తామని మెడికల్ ఆఫీసర్ వెంకటరత్నం తెలిపారు. చర్చి ఫాదర్ జేమ్స్ బాను మాట్లాడుతూ క్రిస్టియన్ ఉచిత కంటి శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఎంసి ఆసుపత్రి బృందం, ఎస్ఎస్‌విపి అధ్యక్షులు కాకాడ డేవిడ్ రాజు, డి రఘు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట, ప్రత్తిపాడు

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమర జీవుల త్యాగాలు మరువలేనివని డిఎస్‌పి శ్రీహరిరాజు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ వి.మౌనిక అధ్యక్షతన జరిగిన పోలీసు అమరుల సంస్కరణ సభలో ఆయన మాట్లాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. సిఐ టి.క్రాంతికుమార్ మాట్లాడారు. అనంతరం మున్సిపల్ సెంటర్ నుంచి మెయిన్ రోడ్, ఆంజనేయ స్వామి గుడి సెంటర్, వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్ మీదుగా దర్గా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది, సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు. **సామర్లకోట** పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సామర్లకోట రైల్వే స్టేషన్ సెంటర్ నుంచి రింగ్ సెంటర్ వరకూ సీఐ ఎ.కృష్ణభగవాన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. తొలుత పోలీసు అమరవీరుల చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పివిఎస్.మూర్తి, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. **ప్రత్తిపాడు** పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడులో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సూర్యఅప్పారావు మాట్లాడుతూ విధి నిర్వహణ లో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకోవాలన్నారు. ఎస్ఐ లక్ష్మీకాంతం మాట్లాడుతూ పోలీసుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


సామర్లకోటలో అమరవీరులకు నివాళులర్పిస్తున్న పోలీసులు, విద్యార్థులు



పెద్దాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు


ప్రత్తిపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, ప్రజలు

పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - జగ్గంపేట

పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక కాకినాడ రోడ్‌లో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను గండేపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు యిప్పర్ల బాబురావు (బాబ్జి) జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, టిడిపి యూనిట్ ఇన్‌ఛార్జ్ యిప్పర్ల సురేష్ ఆర్థిక సాయంతో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ పాల్గొని పేదలకు అన్న దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా దాతల ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్‌ను ప్రతీ సోమవారం నిరాటంకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్, కూటమి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, ఎంపిపి అత్తులూరి నాగబాబు, దాపర్తి సీతారామయ్య, గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కేతిన వెంకన్న చౌదరి, విప్పర్ల వీర్రాజు, సుంకపల్లి రమేష్, ఉప్పలపాట్టి గోపాల్ పాల్గొన్నారు.


అన్నం వడ్డిస్తున్న ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ


సత్తిబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకటేశ్వరరావు

టిడిపి నేత సత్తిబాబు కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లరేవు

టిడిపి సీనియర్ నాయకులు మెర్నీడి సత్తిబాబు కుటుంబాన్ని పలువురు పరామర్శించారు. ఇటీవల కాలంలో సత్తిబాబు అకాల మరణం చెందారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యులను మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, జడ్‌పి మాజీ ఛైర్మన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దున్న జనార్ధనరావు పరామర్శించారు. ఈ సందర్భంగా సత్తిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దూళిపూడి రామకృష్ణ, కుటుంబ సభ్యులు చోడిశెట్టి బాబి, కనక శిరీష, పసుపులేటి ఉమహేశ్వరరావు, వెంకటలక్ష్మి, వానారాశి పద్మారావు, పుష్ప పాల్గొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ గ్రామ సభలు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో ఈ నెల 22వ తేదీ నుంచి నవంబర్ 21వ తేదీ వరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తామని తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ సభలు నిర్వహించబడతాయన్నారు. ఈనెల 22వ తేదీన సిరివాడ పంచాయితీ నుంచి ప్రారంభిస్తామన్నారు. ఆయా గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ నిర్వహించే ఈ గ్రామ సభలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


బాధితులకు చెక్కును పంపిణీ చేస్తున్న పిల్లి దంపతులు

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలస పాకలలోని తమ నివాసంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మితో కలిసి లబ్ధిదారులకు ఆయన అందజేశారు. కరప మండలానికి చెందిన కొప్పిశెట్టి సూర్యప్రకాష్‌కి రూ.3 లక్షల 803, , పాలిక వెంకటేష్‌కి రూ.20 వేలు, రూరల్ మండలం రమణయ్యపేటకి చెందిన కవతవరపు మంగా తాయారుకి రూ.40 వేలు సీఎం సహాయనిధి నుంచి మంజూరు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రీ సర్వేలో సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

రీ సర్వేలో తలెత్తిన వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఈ సభల్లో వచ్చిన సమస్యలను 30 రోజుల్లోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 22వ తేదీ మంగళవారం నుంచి నవంబర్ 22వ తేదీ వరకు నెలరోజుల పాటు ఈ సర్వే గ్రామ సభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 22వ తేదీ మంగళవారం మండలంలోని ఉండూరు గ్రామంలో రీ సర్వే గ్రామసభ ప్రారంభమవుతుందన్నారు. తహశీల్దార్, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సర్వేయర్, విఆర్‌ఒల బృందం ఆధ్వర్యంలో ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. ప్రధానంగా ఒకరు భూమి మరో రైతు పేరుతో ఉండడం, సర్వే నెంబర్లలో లోపాలు, భూమి విస్తీర్ణంలో తేడాలు, వంటి సమస్యలకు వేరువేరుగా దరఖాస్తు ఫారాలు అందజేసి రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారానికి ఈ సర్వే గ్రామసభలు ప్రభుత్వం నిర్వహిస్తుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా సత్తెమ్మ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - జగ్గంపేట

జగ్గంపేట శివారు రామవరం జాతీయ రహదారి పక్కన సత్తెమ్మ అమ్మవారు నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎర్ర వెంకట్రావు రాజ్యలక్ష్మి, వెంకటసామినాయుడు విశాలి దంపతుల సహకారంతో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు మిట్ట వంశీకృష్ణ, తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.

ఆక్వా రైతు అకాల మరణం

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలం పటవలకు చెందిన ప్రముఖ ఆక్వారైతు దాట్ల మణిరాజు సోమవారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా సోమవారం రాజు భౌతిక కాయానికి ఆయన స్వగృహం వద్ద పలువురు కూటమి నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, కర్రి చిట్టిబాబు, కొపనాతి దత్తాత్రేయ వర్మ, యనమండ్ర విజయకుమార్, చెక్క అజయ్ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌కు మూడు అర్జీలు

ప్రజాశక్తి - గండేపల్లి, పెద్దాపురం

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి మూడు అర్జీలు వచ్చాయని ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. లేట్ డెత్ సర్టిఫికేట్, పెన్షన్, డ్రయినేజీ సమస్యలపై మూడు అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్య, డిఆర్‌డిఎ, ఉపాధి హామీ, వ్యవసాయం, హెల్త్, హౌసింగ్, ఐసిడిఎస్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 6 అర్జీలు వచ్చాయని ఆర్‌డిఒ శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను సంబంధిత కార్యాలయాలకు పంపించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఎఒ మాధవరావు, అడిషనల్ డిఎంహెచ్ఒ డాక్టర్ సరిత, సిడిపిఒ జి.ఉష, డిప్యూటీ తహశీల్దార్ భానుకుమార్, హౌసింగ్ ఎఇ రవిశంకర్ పాల్గొన్నారు.


గండేపల్లిలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి, ఇతర అధికారులు



పెద్దాపురంలో అర్జీదారుతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీరమణి

పాఠశాలలో మంచినీటి బోరు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని జె.తిమ్మాపురం మండల ప్రజా పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో మంచినీటి బోరును ప్రముఖ వైద్యులు డాక్టర్ తాళ్లూరు శేఖర్ ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వర్మ మాట్లాడుతూ పాఠశాలలో మంచినీటి సమస్యను దృష్టిలో పెట్టుకుని తాళ్లూరు వారి సత్రం రూ.1.5 లక్షల వ్యయంతో ఈ బోరును నిర్మించారన్నారు. ఈ బోరు నిర్మాణం వల్ల మంచినీటి సమస్యతోపాటు వాడకం నీటి సమస్య పరిష్కారమయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ప్రసాద్, తాళ్లూరి కామేష్, ఉపాధ్యాయులు దత్తు, లక్ష్మి, లలిత, సీతారాం కుమార్, దుర్గాప్రసాద్, మహాలక్ష్మి పాల్గొన్నారు.


బోరును ప్రారంభిస్తున్న డాక్టర్ శేఖర్

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

ప్రజాశక్తి - సామర్లకోట

దీపావళి సందర్భంగా బాణాసంచా విక్రయించే దుకాణదారులు ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా నిర్దేశించిన నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బాణాసంచా విక్రయదారులు, విఆర్‌ఒలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మార్కింగ్ ప్రకారం ఆయా ప్రదేశంలోనే షాపులు నడుపుకోవాలని, ఎవరి షాపు వద్ద వారు నీటి సదుపాయం ఏర్పాటు చేసుకోవడంతోపాటు, సామూహికంగా ప్రమాదాల నివారణకు పెద్ద నీటి ట్యాంకర్‌ను దగ్గరలో ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించుకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామర్లకోట పట్టణ పరిధిలో 12 షాపులు, మండలంలోని వేట్లపాలెం, జి.మెడపాడు, పెద్ద బ్రహ్మదేవుని పరిధిలో ఏడు షాపులు కలిసి 19 షాపులకు దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్ పాల్గొన్నారు.


చంద్రశేఖర్ రెడ్డి


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దొరబాబు

బాధిత కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట వీర్రాఘవపురంలో విద్యుత్ షాక్‌తో దుర్మరణం పొందిన తల్లీ, కొడుకులకు చెందిన కుటుంబాన్ని సోమవారం పలువురు పరామర్శించారు. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప తనయుడు నిమ్మకాయల రంగనాగ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి రంగనాగ్ రూ. 10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఉబా జాన్‌మోజేష్, ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పాగా సురేష్, సేపెని సురేష్, చిట్టిమాని శ్రీనివాస్, పాలిక చంటి, రెడ్నం దొరబాబు, ఇరుసుమల్ల సాయి, వారా సుధాకర్, జ్యోతుల నాగు, టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, బలుసు వాసు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యులు బి.రామలక్ష్మి ఉన్నారు